క్లుప్తంగా

కలెక్టర్‌ను కలిసిన బ్యాంబో క్లస్టర్ సభ్యులు



కలెక్టర్‌కు లేఖ అందజేస్తున్న క్లస్టర్ సభ్యులు

చండ్రుగొండ: మండలంలోని బెండాలపాడు గ్రామ శివారులో ఉన్న బ్యాంబో క్లస్టర్ కమిటీ సభ్యులు శుక్రవారం కొత్తగూడెంలో కలెక్టర్ జితేష్ వి పటేల్‌ను కలిశారు. బ్యాంబో క్లస్టర్ ఏర్పాటులో ఎదురుతో చేస్తున్న ఉత్పత్తులను కలెక్టర్‌కు పూర్వంగా వివరించారు. ఆసక్తిగా తెలుసుకున్న కలెక్టర్ త్వరలోనే బ్యాంబో క్లస్టర్‌ను సందర్శిస్తానని హామీ ఇచ్చినట్లు క్లస్టర్ చైర్మన్ ఈసం నాగభూషణం తెలిపారు. డీఆర్‌డీఓ విద్యాచందన తో పాటు క్లస్టర్ డైరెక్టర్ కృష్ణయ్య, బొర్ర సురేష్, కారం అన్వేష్, శ్రీను పాల్గొన్నారు.

క్రెడిట్ సొసైటీ అధ్యక్షుడిగా శ్రీనివాసరావు



నియామకపత్రం అందజేస్తున్న అధికారులు

అశ్వాపురం: మణుగూరు భారజల కర్మాగారం ఎంప్లాయిస్ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ అధ్యక్షుడిగా పెదిరెడ్ల శ్రీనివాసరావు శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధ్యక్షుడిగా ఉన్న గురవయ్య ఉద్యోగ విరమణ పొందగా సహకార సంఘం అధికారులు శుక్రవారం ఎన్నిక నిర్వహించారు. అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించారు. డైరెక్టర్లు శ్రీనివాసరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

కమిటీని రద్దు చేయాలి

భద్రాచలంటౌన్: ఎస్సీ వర్గీకరణకు రాష్ట్ర ప్రభుత్వం మంత్రి ఉత్తమ్‌తో కలిసి ఏర్పాటు చేసిన మంత్రుల కమిటీని వెంటనే రద్దు చేయాలని వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేసింది. ఎస్సీల అభిప్రాయాన్ని సేకరించకుండా వర్గీకరణ అమలు పేరుతో కమిటీ వేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని, ఏకపక్షంగా ఉన్న ఈ మంత్రుల కమిటీతో మాల, మాల ఉప కులాలకు ఏమాత్రం న్యాయం జరగదని పేర్కొన్నారు. ఈ కమిటీ స్థానంలో న్యాయమూర్తితో కమిషన్ వేయాలని డిమాండ్ చేశారు.

'ఆర్టీసీ' సమయ సూచిక బోర్డులు ఏర్పాటు

కరకగూడెం: మండల కేంద్రంలో బస్సుల రాకపోకల సమయాన్ని తెలిపే రెండు బోర్డులను అధికారులు శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగ ప్రసాద్, ఆర్టీసీ అధికారి శ్రీనివాస్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్, రెవెన్యూ, పంచాయతీ అధికారులు, సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

న్యాయం చేయాలని వరద బాధితుల వినతి

మణుగూరు రూరల్: తమకు న్యాయం చేయాలని కోరుతూ వరద ముంపు బాధితులు శుక్రవారం మణుగూరు తహసీల్దార్ రాఘవరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేసి, పరిహారానికి దరఖాస్తులు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వచ్చిన వరదలకు తీవ్రంగా నష్టపోయామన్నారు. స్పందించిన తహసీల్దార్ సర్వే చేసి ముంపు బాధితుల వివరాలను జిల్లా ఉన్నతాధికారులకు నివేదించి సాయం అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

వ్యాసరచన పోటీలు

దుమ్ముగూడెం: మండలంలోని పర్ణశాల జెడ్పీ పాఠశాలలో స్వచ్ఛ పక్వాడ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రతపై వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు హెచ్‌ఎం ఏజే ప్రభాకర్ బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'రాష్ట్రంలో నియంత పాలన'

చండ్రుగొండ: బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలపై దాడులు చేస్తూ సీఎం రేవంత్ రాష్ట్రంలో నియంతపాలన సాగిస్తున్నారని బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు, మాజీ జెడ్పీటీసీ కొడగండ్ల వెంకటరెడ్డి విమర్శించారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రతిపక్షాన్ని మిగలకుండా చేయాలని రేవంత్‌రెడ్డి కుట్రపన్నారని, ధ్వజమెత్తారు. పార్టీ మండలాధ్యక్షుడు దార వెంకటేశ్వరరావు, నల్లబోతు వెంకటనారాయణ, మోహన్‌రావు, అంజన్‌రావు పాల్గొన్నారు.

అశ్వారావుపేట: ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై దాడి సరికాదని మాజీ ఎంపీపీ అధ్యక్షులు జల్లిపల్లి శ్రీరామమూర్తి శుక్రవారం ఒక ప్రకటనలో ఖండించారు. కౌశిక్‌రెడ్డిపై దాడి, మాజీ మంత్రి హరీష్‌రావును గాయపరచడం.. ఆస్పత్రికి కూడా వెళ్లనీయకుండా అడ్డుకోవడం మంచి పద్ధతి కాదని పేర్కొన్నారు.

రయ్.. రయ్‌మంటూ..



నిబంధనలు పట్టించుకోని వాహనచోదకులు

- మైనర్లు సైతం ఇష్టారాజ్యంగా డ్రైవింగ్
- తనిఖీలు మరిచిన అధికారులు



ద్విచక్ర వాహనాలపై ట్రిబుల్ డ్రైవింగ్ చేస్తున్న పట్టణ వాసులు, యువకులు

భద్రాచలంఅర్బన్: అడిగేవారు లేరన్నట్టుగా పట్టణంలో వాహన చోదకులు ఏ మాత్రం నిబంధనలు ఇష్టారాజ్యంగా వాహనాలు నడుపుతున్నారు. మితిమీరిన వేగంతో రయ్ రయ్ అంటూ దూసుకెళ్తున్న తీరుతో బాటసారులేకాదు, ఇతర వాహనదారులు సైతం భయభ్రాంతులకు గురవుతున్నారు. మైనర్లు సైతం తమకు తోచిన విధంగా డ్రైవింగ్ చేస్తున్నా.. బైక్‌పై ముగ్గురు, నలుగురు వెళ్తున్నా పట్టించుకునే నాథుడు కరువయ్యాడు. పిల్లల తీరును ప్రశ్నించాల్సిన తల్లిదండ్రులు సైతం నిర్లక్ష్యంగా వ్యవరిస్తున్నారనే విమర్శలు లేకపోలేదు. పిల్లలు బైక్ నడుపుతున్నారనే భావన తప్పా.. నిబంధనలు పాటిస్తున్నారా లేదా అనే విషయాన్ని తల్లిదండ్రులు విస్మరిస్తున్నారు. దీంతో తమకు అంతా తెలుసనే ఉద్దేశంతో మితిమీరిన వేగంతో వెళ్తూ ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. అనుకుని సంఘటనలు జరిగినప్పుడు బాధపడటం తప్పా జాగ్రత్తలు పాటించడం లేదని అధికారులు సైతం అసహనం వ్యక్తం చేస్తున్నారు. తల్లిదండ్రులు, వ్యాపారులు, వివిధ దుకాణాల నిర్వాహకులు సైతం వివిధ పనుల నిమిత్తం మైనర్లకు బైక్‌లు ఇవ్వడం మూలంగా ప్రమాదాలకు గురుతూనే ఉన్నారు. ఇటీవల జరిగిన ప్రమాదాలే ఇందుకు నిదర్శనం. ఇలాంటి ఘటనలు నిత్యం జరుగుతూనే ఉన్నాయి.

ఫోన్ మాట్లాడుతూనే..

ముఖ్యంగా ఫోన్‌లో మాట్లాడుతూ వాహనాలు నడపడం ఫ్యాషన్‌గా మారింది. జాతీయ రహదారి లాంటి చోట్ల కూడా మొబైల్ మాట్లాడుతూనే టూ వీలర్ నడుపుతున్నారు. దీనికి తోడు మద్యం సేవించి, హెల్మెట్ లేకుండా నడుపుతుండటంతో 90 శాతం ప్రమాదాలు, మృతులు ద్విచక్రవాహనదారులే నమోదవుతుండటం గమనార్హం. మృతి చెందుతున్న వారిలో ఎక్కువగా 30 ఏళ్ల లోపువారే ఉండటం ఆందోళన కలిగిస్తున్న అంశం. అదేవిధంగా ఒకే బైక్‌పై ముగ్గురు, నలుగురు సైతం ప్రమాదకరంగా ప్రయాణం చేస్తున్నారు. ఇప్పటికైనా తల్లిదండ్రులు తమ పిల్లలకు రోడ్డు నిబంధనలు తెలిపాలని అధికారులు కోరుతుండగా, అధికారులు సైతం పట్టించుకోవాలని పలువురు కోరుతున్నారు.

నిబంధనలు పాటించాలి



రోడ్డు ప్రమాదాలు నివారణ ప్రతీ ఒక్కరి బాధ్యత. డ్రైవింగ్ నిబంధనలు పాటించేలా కుటుంబ సభ్యులే తమ పిల్లలకు సూచించాల్సిన అవసరం ఉంది. నిబంధనలపై తల్లిదండ్రులు తమ పిల్లలకు అవగాహన కల్పించాలి. మైనర్లు వాహనాలు డ్రైవ్ చేస్తూ పట్టు పడితే కఠిన చర్యలు తీసుకుంటాం. ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు పాటించి ప్రమాదాల కట్టడికి సహకరించాలి.

– మధుప్రసాద్, ట్రాఫిక్ ఎస్సై, భద్రాచలం

నిమజ్జనానికి పటిష్టమైన ఏర్పాట్లు చేయాలి



నిమజ్జన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న సీఐ

ములకలపల్లి: నిమజ్జనానికి పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని పాల్వంచ సీఐ వినయ్‌కుమార్ సిబ్బందిని ఆదేశించారు. ఈ మేరకు మూకమామిడి ప్రాజెక్ట్‌లో గణేష్ నిమజ్జన ఏర్పాట్లను శుక్రవారం స్థానిక ఎస్సై రాజశేఖర్‌తో కలిసి క్షేత్ర స్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిమజ్జనాలు ప్రశాంతంగా జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. ఎంపీడీఓ మహాలక్ష్మి, ఎంపీఓ లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

ట్రాన్స్ కో ఆర్డర్‌ను రద్దుచేయాలి

భద్రాచలంఅర్బన్: ట్రాన్స్ కో ఆర్డర్ 954ను రద్దు చేయాలని భద్రాద్రి జిల్లా ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ జేఏసీ అధ్యక్షుడు ప్రతాప్, కార్యదర్శి ఉదయ్ కిరణ్‌లు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర జేఏసీ ఆదేశాల మేరకు శుక్రవారం భద్రాచలం విద్యుత్ శాఖ డీఈ కార్యాలయం ఎదుట ఎస్సీ, ఎస్టీ విద్యుత్ శాఖ ఉద్యోగులు నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా జేఏసీ నాయకులు మాట్లాడుతూ... రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఇన్ ప్రమోషన్ని సంస్థలో సరైన పద్ధతిలో అమలు చేయకపోవడంతో ఎస్సీ, ఎస్టీ, మహిళ ఉద్యోగులకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందన్నారు. యాజమాన్యాలు ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులపై వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. 16 వరకు ఎస్ఈ, డివిజనల్ కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు పెద్దిరాజు, సురేష్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

'మహాలక్ష్మి' సబ్సిడీ పత్రాలు పంపిణీ



బూర్గంపాడు: పత్రాలు అందజేస్తున్న అధికారులు

బూర్గంపాడు: రాష్ట్ర ప్రభుత్వం అభయ హస్తం కార్యక్రమంలో భాగంగా మహాలక్ష్మీ పథకంలో రూ.500లకే గ్యాస్ సిలిండర్‌ను అందిస్తున్న క్రమంలో శుక్రవారం మండల అధికారులు లబ్ధిదారులకు సబ్సిడీ పత్రాలు పంపిణీ చేశారు. మండలంలో 9,905మంది లబ్ధిదారులకు ప్రభుత్వం పంపించిన లేఖలను అందిస్తామని తహసీల్దార్ ముజాహిద్ అన్నారు. ఎంపీడీఓ జమలారెడ్డి, మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వరరెడ్డి, ఎంపీఓ సునీల్, పంచాయతీ కార్యదర్శి సమ్మయ్య పాల్గొన్నారు.

మణుగూరు టౌన్: మహాలక్ష్మి పథకం లబ్ధిదారులకు సబ్సిడీ పత్రాలను ఇంటింటికీ వెళ్లి అధికారులతో కలిసి అందజేశారు. తహసీల్దార్ రాఘవరెడ్డి మాట్లాడుతూ... మండలంలో 8,847 మంది లబ్ధిదారులకు సబ్సిడీ వర్తిస్తుందన్నారు. జాప్యం జరిగితే 1967 లేదా 18004250333 నంబర్లను సంప్రదించాలని సూచించారు. ఎంపీడీఓ తేల్లూరి శ్రీనివాసరావు, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు పిరినాకి నవీన్, కార్యదర్శి శ్రీకాంత్ పాల్గొన్నారు.



మణుగూరుటౌన్: పత్రాలు అందజేత..

బదిలీలు సహజం

చండ్రుగొండ: ప్రభుత్వ విభాగాలలో పనిచేసే ఉద్యోగులకు బదిలీలు సహజమని ఎండీపీఓ బయ్యారపు అశోక్ అన్నారు. ఎర్రగుంటలోని ప్రభుత్వాస్పత్రిలో పనిచేస్తూ బదిలీ అయిన ఏఎన్ఎం తేజావత్ సుశీలను మద్దుకూరు గ్రామస్తులు శుక్రవారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల హెచ్‌ఎం భవాని , గ్రామస్తులు నల్లబోతు రమణ, చుంద్రు విజయ్, వినోద్, కీసర భద్రయ్య, నెల్లూరి ప్రసాద్, శివ, రవి పాల్గొన్నారు.

అదేవిధంగా చండ్రుగొండలోని జెడ్పీ పాఠశాలలో ఆఫీస్ సబార్డినేట్‌గా పనిచేసి బదిలీపై వెళ్తున్న కె. విజయ్‌కుమార్‌ను సన్మానించారు. మాజీ జెడ్పీటీసీ వెంకటరెడ్డి, మాజీ ఎంపీటీసీ దారా వెంకటేశ్వరరావు, వెంకటేశ్వర్లు, హెచ్‌ఎం బాబ్జీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గణనాథుడికి ఘనంగా పూజలు

గణేష్ నవరాత్రుల్లో భాగంగా శుక్రవారం గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయకుడికి పూలు, పండ్లు, నగదుతో ప్రత్యేకంగా అలంకరించి, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పలు చోట్ల భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

– సాక్షి నెట్‌వర్క్



దుమ్ముగూడెం: పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే వెంకట్రావును సన్మానిస్తున్న కమిటీ సభ్యులు



దమ్మపేట: కుంకుమ పూజలో మహిళలు..



అశ్వాపురం: మొండికుంటలో అన్నదానం..

ఫ్రైడే డ్రైడే కార్యక్రమం



వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

మణుగూరు రూరల్ : మండలంలోని లంకమల్లారం పంచాయతీలో శుక్రవారం మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య శిబిరం, ఫ్రైడే–డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. శిబిరంలో పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ శివకుమార్ గ్రామస్తులకు పరీక్షలు చేసి మందులను అందించారు. గ్రామంలోని ప్రతీ ఇంటి పరిసరాలను పరిశీలించి నీటి నిల్వ ఉన్న కంటైనర్లను తొలగించి శుభ్రం చేయించారు. టీజీటీడబ్ల్యూఆర్‌జేసీ హాస్టల్‌లో విద్యార్థినులను పరీక్షించి మందులను అందజేశారు. సిబ్బంది రాంప్రసాద్, ఎంటీఎస్ అరుణ్‌బాబు, విజయ, శైలజ, ఎంఎల్‌హెచ్‌పీలు ఉన్నారు.

స్థాయికి మించి వైద్యం చేయొద్దు

అన్నపురెడ్డిపల్లి: ఆర్ఎంపీలు పరిమితికి మించి వైద్యం చేయొద్దని మండల వైద్యాధికారిణి డా.ప్రియాంక, తహసీల్దార్ జగదీశ్వర్‌ప్రసాద్, ఎంపీడీఓ మహాలక్ష్మి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తహసీల్‌లో మండలంలోని ఆర్ఎంపీలకు ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఆర్ఎంపీలు కేవలం ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని, సొంతంగా వైద్యం చేయొద్దన్నారు. అర్హత లేకుండా చికిత్సలు అందించే వారి పై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ షబ్నా, హెచ్ఈఓ రాంప్రసాద్, హెచ్ఎస్ ప్రకాశ్‌రావు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హిందీ దినోత్సవం



అశ్వారావుపేటరూరల్: విద్యార్థులను అభినందిస్తున్న హెచ్‌ఎం హరిత

అశ్వారావుపేటరూరల్: అశ్వారావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం హిందీ దినోత్సవ వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఉన్న సరస్వతీ, మదర్ థెరిస్సా, ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. హిందీ టీచర్ సాజీదా, వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో విద్యార్థులంతా హిందీ ప్రాముఖ్యతను తెలియజేసేలా నృత్యం చేశారు. హెచ్‌ఎం పి.హరిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దుమ్ముగూడెం: మండలంలోని నర్సాపురం సూదిరెడ్డి నాగిరెడ్డి ఆదిలక్ష్మమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ దివాస్‌ను జరుపుకున్నారు. విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్, వక్తృత్వ, చిత్రలేఖన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. హెచ్‌ఎం బెక్కంటి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, డాక్టర్ నాంపల్లి మధుసూదనరావు, శేషయ్య పాల్గొన్నారు.

చర్ల: మండలకేంద్రంలోని గురుదేవ్ విద్యాలయంలో విద్యార్థులు, హిందీ ఉపాధ్యాయులు హిందీ భాషపై పలు రకాల ప్రాజెక్టులను తయారు చేయగా వేదికపై ప్రదర్శించారు. విద్యార్థులు నృత్య ప్రదర్శనలు చేశారు. ప్రిన్సిపాల్ హెచ్‌జీవీ గిరిప్రసాద్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, జి.సుధారాణి, జి.జ్యోత్స్న, సీహెచ్.మనీషా, స్వరూప, అకడమిక్ కో ఆర్డినేటర్ ఎంవీ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ దరఖాస్తుల సమర్పణ

అశ్వారావుపేట: అశ్వారావుపేట నియోజకవర్గంలో 250 మంది లబ్ధిదారుల నుంచి వచ్చిన సీఎంఆర్‌ఎఫ్ దరఖాస్తులను ఎమ్మెల్యే జారే ఆదినారాయణ శుక్రవారం హైదరాబాద్‌లోని సీఎం రేవంత్‌రెడ్డి కార్యాలయంలో సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ముబారక్ బాబా, నాయకులు ఉన్నారు.



దరఖాస్తులు అందజేస్తున్న ఎమ్మెల్యే జారే

త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తా..

మణుగూరు రూరల్ : సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తానని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హామీ ఇచ్చారు. మున్సిపాలిటీ పరిధిలోని అన్నారం , బెస్తగూడెం ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యే పాయంకు గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. గ్రామాల్లో డ్రెయినేజీలు, సీసీ రోడ్లు నిర్మించాలని, విద్యుత్, తాగునీటి సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.



పాయంకు వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

విద్యార్థినులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి



ఎస్వో శ్రీదేవితో మాట్లాడుతున్న దినేష్ కుమార్

కరకగూడెం: విద్యార్థినులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ నాణ్యమైన విద్యను అందించాలని జిల్లా మైనింగ్ డీఈ, మండల స్పెషల్ ఆఫీసర్ దినేష్ కుమార్ అన్నారు. మండలంలోని భట్టుపల్లి కేజీబీవీ పాఠశాలను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు. మధ్యాహ్న భోజనం, తయారీ విధానాన్ని పరిశీలించి మెనూ ప్రకారం నడుచుకోవాలని నిర్వాహకులను సూచించారు. సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపీడీఓ కుమార్, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ శ్రీదేవి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాలు ప్రదర్శన

అశ్వారావుపేట: మండలంలోని అన్ని పంచాయతీ కార్యాలయాల్లో అభ్యంతరాలు, సవరణల నిమిత్తం శుక్రవారం ఆయా పంచాయతీల కార్యదర్శులు ఓటర్ జాబితాలను ప్రదర్శించారు. 2018 ఓటర్ల జాబితా కంటే 4,932 ఓట్లు పెరిగాయి. 2024 పంచాయతీ ఎన్నికల ముసాయిదా ఓట్ల జాబితా ప్రకారం మండలంలో 46,624 ఓట్లు నమోదు కాగా స్త్రీలు 23,964, పురుషులు 22,254, ఇతరులు ఆరుగురు ఉన్నారు. ఈనెల 21 వరకు అభ్యంతరాలను తెలియజేయవచ్చని అధికారులు తెలిపారు.



అశ్వారావుపేట: పేరాయిగూడెంలో..

అన్నపురెడ్డిపల్లి: మండలంలోని పంచాయతీ కార్యాలయల్లో అధికారులు ముసాయిదా ఓటరు జాబితాలను ప్రదర్శించారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో తహసీల్దార్ జగదీశ్వర్‌ప్రసాద్, ఎంపీడీఓ మహాలక్ష్మి, ఎంపీఓ షబ్నాలు ఓటరు జాబితాను ప్రదర్శించారు. అనంతరం మండల కేంద్రంలో మహాలక్ష్మి పథకంలో భాగంగా గ్యాస్ సబ్సిడీ ధృవప్రతాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమాలలో ఆర్ఐ మధు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

చండ్రుగొండ: పంచాయతీ ఓటర్ల ముసాయిదాను సెక్రటరీ రాజేందర్ విడుదల చేశారు. మాజీ జెడ్పీటీసీ వెంకటరెడ్డి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

దుమ్ముగూడెం: మండలంలోని లక్ష్మీనగరం పంచాయతీలో ప్రాథమిక ఓటర్ల జాబితా వార్డుల వారీగా పంచాయతీ కార్యాలయంలో ప్రచురించినట్టు పంచాయతీ కార్యదర్శి అనూష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యంతరాలు పంచాయతీ కార్యాలయంలో అందజేయలని కోరారు.



అన్నపురెడ్డిపల్లిలో..



చండ్రుగొండలో..

ఆర్థికసాయానికి దరఖాస్తు చేసుకోవాలి

చర్ల: ప్రతిస్పందన సేవా ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో అందజేసే ఆర్థిక సాయం కోసం నిరుపేద విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సొసైటీ అధ్యక్షుడు షేక్ షాజాహాన్ కోరారు. శుక్రవారం చర్లలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 2007లో ఆవిర్భవించిన సొసైటీ 803 మంది విద్యార్థులకు రూ.30 లక్షల ఆర్థిక సాయం అందించిందన్నారు. ఆర్థికసాయం పొందాలనుకునే విద్యార్థులు చర్లలోని నీలి ప్రసాద్ షాపు వద్ద లభ్యమయ్యే దరఖాస్తు ఫాంలను తీసుకొని ఈ నెల 30లోపు తిరిగి అక్కడే అందజేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సొసైటీ సభ్యులు శెట్టి సాంబయ్య, జవ్వాది రవికుమార్, భూపతి, చింతా నాగబాబు, పున్నం రామకృష్ణ, దొడ్డి తాతారావు, సాంబమూర్తి, వేణు, శ్రీనివాసరావు, నీలిప్రసాద్ పాల్గొన్నారు.

ఏచూరి మరణం తీరని లోటు

బూర్గంపాడు: సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం పార్టీకి తీరని లోటని పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం సారపాకలోని పార్టీ కార్యాలయంలో ఏచూరి సంతాప సభలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేపంగి రమణయ్య, బయ్యా రాము, పాపినేని సరోజని, ఎస్కే అబీదా, వెంకటేశ్వర్లు, కందుకూరి నాగేశ్వరరావు, నాగమణి, ఈశ్వరయ్య ఉన్నారు.



బూర్గంపాడు: నివాళులర్పిస్తున్న నాయకులు

దుమ్ముగూడెం: నిస్వార్థ రాజకీయ వేత్తను దేశం కోల్పోయిందని డీసీసీబీ మాజీ చైర్మన్ యలమంచి రవికుమార్ అన్నారు. స్థానిక యలమంచి సీతారామయ్య భవనంలో నిర్వహించిన ఏచూరి సంతాప సభలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ మండల కార్యదర్శి కారం పుల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ, మర్మం చంద్రయ్య, సరియం కోటేశ్వరరావు, కోర్స చిలకమ్మ, నాయకులు శ్రీను బాబు, సమ్మక్క, మహమ్మద్ బేగ్, సాయిరెడ్డి, కాక కష్ణ, రైతు సంఘం మండలాధ్యక్షుడు సత్యనారాయణ, సొసైటీ డైరెక్టర్ భద్రయ్య, రామ్మోహన్ రెడ్డి, ధర్మయ్య, త్రినాథ్, సతీష్, తాతారావు పాల్గొన్నారు.

దమ్మపేట: మండల కేంద్రంలోని సుందరయ్య భవనంలో సీతారాం చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. శ్రీనివాసరావు, శోభన్‌బాబు, మోరంపూడి రాంమోహన్‌రావు, ధర్మయ్య పాల్గొన్నారు.

అన్నపురెడ్డిపల్లి: సీపీఎం ఆధ్వర్యంలో మండల కార్యదర్శి వెంకటరత్నం ఏచూరి చిత్రపటానికి నివాళులర్పించారు. రవి, జమలయ్య ఉన్నారు.

చండ్రుగొండ: స్థానిక సీపీఎం కార్యాలయంలో సీతారం చిత్రపటానికి నివాళులర్పించారు. పెద్దిని వేణు, ఆర్.వెంకటాచారి, వెంకటేశ్వర్లు, రాజా పాల్గొన్నారు.

మణుగూరు రూరల్: సీపీఎం స్థానిక కార్యాలయంలో సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ మండలాధ్యక్షుడు కొడిశాల రాములు, నెల్లూరి నాగేశ్వరరావు, లెనిన్ బాబు, సత్రపల్లి సాంబశివరావు, టీవీఎంవీ ప్రసాద్, లక్ష్మణరావు, నాగమణి, నరసింహారావు, రాజు, ఉత్తమ్, పద్మ, గౌరి, మాజీ సర్పంచ్ భారతి, వాసిరెడ్డి చలపతిరావు, నారాయణదొర, పీరినాకి నవీన్, కూచిపూడిబాబు, సుధాకర్, ఎడారి రమేష్, వెంకటేశ్వర్లు, ఎస్‌వి నాయుడు, సీతారాములు, నాగరాజు, చారి, మల్లేష్, సాంబయ్య పాల్గొన్నారు.



దుమ్ముగూడెం మాట్లాడుతున్న రవికుమార్



దమ్మపేటలో..